'రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్'కు గట్టేపల్లి విద్యార్థులు

విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం

సుల్తానాబాద్‌రూరల్, డిసెంబర్21: గట్టేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎం అభినయ శ్రీ, డీ లక్ష్మీప్రసన్న రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం అన్నపూర్ణ తెలిపారు. గురువారం స్కూల్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులను అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడారు. ఈనెల 19న దేవంపల్లి టీఎస్‌డబ్ల్యూఆర్ ఎస్ పాఠశాలలో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా సాఫ్ట్‌బాల్ పాఠశాలల ఎంపిక క్రీడా పోటీల్లో అండర్-17లో వీరు సత్తా చాటారని పేర్కొన్నారు. ఈ నెల 21, 22, 23 తేదీల్లో నిర్మల్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు.

పంట నష్టపరిహారం ఇప్పించాలని ఫిర్యాదు

మంథని రూరల్, డిసెంబర్21: పీడీఆర్ కంపెనీ సంబంధించిన లారీ రాకపోకలతో పంట నష్టం జరిగిందని, పరిహారం ఇప్పించాలని మంథని మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన చెలిమెల్ల పోచిరెడ్డి గురువారం మంథని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వ్యవసాయయే జీవనాధారంగా బతుకుతున్న తనకు నాగేపల్లి - అడవిసోమన్‌పల్లి ప్రధాన రహదారి పక్కన నాలుగు ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, దానిలో పత్తి వేశానని తెలిపారు. పీడీఆర్ కంపెనీ రోడ్డు మరమ్మతులు చేపట్టడంతో ఆ కంపెనీ లారీలు భారీ సంఖ్యలో వస్తున్నాయన్నారు. దీంతో దుమ్ముతో పంట నష్టం వాటిల్లిందని రైతు వాపోయాడు. పంట నష్ట పరిహారం ఇప్పించాలని కోరాడు.

డంప్‌యార్డు తరలించవద్దు

మంథని, డిసెంబర్ 21: మున్సిపల్ పరిధిలోని డంపింగ్‌యార్డ్‌ను ఖానాపూర్‌కు తరలించవద్దని సర్పంచ్ పుట్ట వెంకటమ్మ, ఉపసర్పంచ్ మంథని మల్లేశ్, పాలకవర్గం ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో గురువారం వినతి పత్రాలను అందించారు. డంప్ యార్డ్ తరలించే ప్రాంతం శ్రీ రుద్రపాదాల క్షేత్రం, వేల్పుమ్మ, శ్రీ సమ్మక్క సారక్క పుణ్యక్షేత్రాలు సమీపంలో ఉన్నాయన్నారు. అంతే కాకుండా గోదావరి నది తీరానికి పుణ్య స్థానానికి వచ్చే భక్తులకు, రైతులకు ఇబ్బంది కలుగుతుందన్నారు.

ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు

సెయింట్ క్లేర్ పాఠశాలలో చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు

జ్యోతినగర్, డిసెంబర్ 21: క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని గురువారం ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని సెయింట్ క్లేర్ పాఠశాల కింటర్ గార్డెన్‌లో మినీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నారుల సంస్కృతిక కార్యక్రమాలు అలరించగా, క్రిస్మస్ వేషధారణ సన్నివేశాలు ఆకట్టుకున్నాయి. ఇక్కడ పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ హెచ్ఎం డోమినిక్, ఉపాధ్యాయుడు రాజశేఖర్, చిన్నారుల తల్లిదండ్రులు ఉన్నారు.

ఎన్నారై హరీశ్‌రెడ్డి ఔదార్యం

కోల్‌సిటీ, డిసెంబర్ 21: వీహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ఎన్నారై వ్యాళ్ల హరీశ్ రెడ్డి ఔదర్యాన్ని చాటాడు. కొడుకు జన్మదినం సందర్భంగా గోదావరిఖనికి చెందిన నిరుపేద మెడిసిన్ విద్యార్థి ధర్విన్‌కు రూ. 36వేల ఆర్థిక సాయం అందించాడు. గురువారం హరీశ్‌రెడ్డి కుమారుడి పుట్టిన రోజు సందర్భంగా రామగుండం వీహెచ్ఆర్ టీం ఆధ్వర్యంలో ఖనిలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్విన్‌కు హరీశ్‌రెడ్డి తండ్రి రాంరెడ్డి చేతుల మీదుగా నగదు అందించారు. అంగన్‌వాడీకేంద్రంలో చిన్నారులకు స్వీట్లు పంచిపెట్టారు.

అకౌంట్లకు ఆధార్ అనుసంధానించుకోవాలి

మంథని రూరల్/ముత్తారం, డిసెంబర్ 21: కేడీసీసీ బ్యాంక్ సేవింగ్ ఖాతాదారులు ఆధార్ అనుసంధానం చేసుకోవాలని కేడీసీసీబీ మంథని మేనేజర్ దుమ్మని లక్ష్మణ్, ముత్తారం సింగిల్ విండో చైర్మన్, కేడీసీసీబీ జిల్లా డైరెక్టర్ గుజ్జుల రాజిరెడ్డి సూచించారు. గురువారం మంథని మండలంలోని వెంకటాపూర్, స్వర్ణపల్లిలో, ముత్తారం మండలంలోని లక్కారం గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత-నగదు రహిత లావాదేవీలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అన్ని స్కీంలకు ఆధార్ లింకేజీ అవసరమన్నారు. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై సాధారణ పౌరులకు 7.25శాతం, సీనియర్ సిటిజన్లకు 7.75శాతం వడ్డీ చెల్లిస్తున్నామని చెప్పారు. ఆయా కార్యక్రమాల్లో సహకార సంఘం డైరెక్టర్లు గడ్డం పోచం, సిరిముర్తి ఓదెలు, బ్యాంక్ మేనేజర్ ఉదయశ్రీ, బ్యాంక్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ దిలీప్ రావు, ఎఫ్ఎల్‌సీ మోహన్ రావు పాల్గొన్నారు.

మసీదు అక్రమ నిర్మాణంపై సీపీకి ఫిర్యాదు

ఫర్టిలైజర్‌సిటీ, డిసెంబర్ 21: నగరంలో హిందూ ఆలయాల పక్కన సింగరేణి, ప్రభుత్వ భూమిలో అక్రమంగా మసీదు నిర్మాణం చేపట్టారని విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దల్ ప్రతినిధులు గురువారం రామగుండం పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. పట్టణంలోని నగర ఒడ్డున పోచమ్మ గుడి పక్కన ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన మసీదును తొలిగించాలని సీపీకి విన్నవించారు. ఇక్కడ విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దల్ ప్రతినిధులు మాధవరపు వెంకటరావు, అయోధ్య రవీందర్, ముష్క సంపత్ యాదవ్, మునిగాల సంపత్, కొండపర్తి లింగన్న, ములుకుంట్ల శ్రీనివాస్, మ్యాడగొని అరవింద్, కందుల అకాశ్, ఆరెల్లి జలెందర్, యశ్వంత్, శశికుమార్, శ్రావణ్ ఉన్నారు.

జీడీకే-1,3 గని సందర్శించిన డీడీఎంఎస్

వెంకన్నకు పుష్పగుచ్ఛం ఇస్తున్న ఏజెంట్, ఏఎస్‌వో

గోదావరిఖని, డిసెంబర్ 21: సింగరేణి ఆర్జీ-1 జీడీకే-1,3 గనిని డీడీఎంఎస్ బీ.వెంకన్న గురువారం తనిఖీ చేశారు. మొదట సర్వేయర్ రూములో గని ప్లాన్‌లను పరిశీలించారు. అనంతరం 4వ సీమ్, 4ఎస్/22 డీఫిల్లరింగ్ డిస్ట్రిక్ట్ పరిశీలించారు. రక్షణ నిమిత్తం తీసుకోవాల్సిన చర్యల గురించి తగు సలహాలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏజెంట్ సైదులు, ఏఎస్‌వో సత్యనారాయణ, ఓదెలు, రమేశ్‌బాబు శ్రీనివాస్ తదితరులున్నారు.

'సింగరేణి ఆవిర్భావ' ఏర్పాట్ల పరిశీలన

గోదావరిఖని, డిసెంబర్ 21: సింగరేణి ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్లను ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ గురువారం పరిశీలించారు. వేదికవద్ద వివిధ కళాకృతులతో తీర్చిదిద్దుతున్నారు. బారీకేడ్లు ఏర్పాట్లు చేస్తున్నారు. సభా వేదికలో స్టీల్ పైపులతో ప్రత్యేక అలంకరణలు ఏర్పాటు చేస్తున్నారు. ఈసారి జరిగే సింగరేణి ఆవిర్భావ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఆదేశించారు. ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని, స్టాల్స్, సేవా ఉత్పత్తులు, సేవా సభ్యులని బండారాల స్టాల్స్ ఫొటో ఎగ్జిబిషన్ గ్యాలరీ, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించే వారికి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం రాంమోహన్, ఏజీఎం లక్ష్మీనారాయణ, ఇంజినీర్ మూర్తి, డీజీఎం నాగేశ్వరరావు, ఆంజనేయ ప్రసాద్, మదన్ మోహన్, అభిలాష్, సారంగపాణి, శ్రావణ్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామగిరి: ఆటల పోటీలలో పాల్గొన్న మహిళా ఉద్యోగులు

మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు

రామగిరి, డిసెంబర్ 21: సింగరేణి దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గురువారం ఆర్జీ-3, ఏపీఏ ఏరియాలోని వివిధ గనులు, విభాగాల్లో పని చేస్తున్న మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహించారు. స్థానిక జీఎం కార్యాలయం ప్రాంగణంలో బౌలింగ్ బాల్, బాంబింగ్ ది సిటీ తదితర ఆటల పోటీలు నిర్వహించగా, మహిళా ఉద్యోగులు ఆసక్తికరంగా పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన మహిళా ఉద్యోగులకు ఈనెల 23న స్థానిక రాణీ రుద్రమదేవి స్టేడియంలో జరిగే ఆవిర్భావ వేడుకల్లో బహుమతులు అందజేస్తారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో డీవైపీఎం గుర్రం శ్రీహరి, కో-ఆర్డినేటర్ లక్ష్మణ్, రాయమల్లు, నాగరాజు, సుధాకర్ పాల్గొన్నారు.

గోదావరిఖని, డిసెంబర్ 21: జీఎం కాలనీ గ్రౌండ్‌లో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ ప్రారంభించారు. మహిళలకు రన్నింగ్, బాంబ్ ఇన్ ది సిటీ, బెలూన్ ఊదడం, పిరమిడ్, బాల్ త్రో, లెమ న్ స్పూన్ రన్ తదితర ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు 23న బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఏజీఎం లక్ష్మీనారాయణ, కిరణ్‌బాబు, సారంగపాణి, శ్రావణ్‌కుమార్, వీరారెడ్డి తదితరులున్నారు.

ఆదాయపు పన్ను సక్రమంగా చెల్లించాలి

- ఇన్‌కం టాక్స్ జాయింట్ కమిషనర్

రామగిరి, డిసెంబర్ 21: ఉద్యోగులు ఆదాయ పన్ను సక్రమంగా చెల్లించాలని ఇన్‌కం టాక్స్ జాయింట్ కమిషనర్ జేసీఐటీ అదితి గోయల్, డీసీఐటీ సుధాకర్ నాయక్ సూచించారు. ఈ మేరకు ఆదాయ పన్ను రికవరీ, ప్రభుత్వానికి చెల్లించడంలో కంపెనీ పాటించాల్సిన షరతులపై గురువారం జీఎం కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఉద్యోగుల నుంచి ఏ విధమైన ఆదాయ పన్ను రికవరీ చేయాల్సిందో వివరించారు. రికవరీ చేసిన మొత్తం ప్రభుత్వానికి గడువులోపు చెల్లించకపోతే జరిమానా విధించాల్సి ఉంటుందనేది తెలిపారు. ఉద్యోగులు ఆదాయ పన్ను ఏ విధంగా రికవరీ చేయా లో వివరించారు. సింగరేణి అధికారులు అడిగిన పలు ప్రశ్నలు, సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో ఆర్జీ-3 జీఎం సుధాకర్‌రావు, ఏపీఏ జీఎం వెంకటేశ్వర్లు, ఫైనాన్స్ ఏజీఎం శ్రీనివాసులు, పీవో రమేశ్, వెంకటరమణ, రవీందర్ రెడ్డి, మాధవి, వెంకటలక్ష్మి, గీత, కిరణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల దుర్మరణం

- కరీంనగర్ జిల్లా చొప్పదండిలో ఘటన
- ధర్మారం మండలం మల్లాపూర్‌లో విషాదం

కూతురు నగేష్, పడిదం హరీష్ (ఫైల్)

ధర్మారం/చొప్పదండి, డిసెంబర్ 21: కరీంనగర్ జిల్లా చొప్పదండిలోని ఓ పెట్రోల్ బంకు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మల్లాపూర్‌కు చెందిన కూతురు నగేశ్(25), పడిదం హరీశ్(22) దుర్మరణం పాలయ్యారు. గ్రామానికి చెందిన కూతురు రాజమ్మ-పోచ మల్లయ్యకు ఇద్దరు కొడుకులు, కూతురు ఉన్నారు. తల్లిదండ్రులు కొన్నేళ్ల క్రితమే మరణించారు. చి న్న కొడుకు నగేశ్ కరీంనగర్‌లోని ఓ సెల్ పాయింట్‌లో పనిచేస్తున్నాడు. ఇదే గ్రామానికి చెందిన పడిదం సరోజన - రాజయ్యకు కొడుకు, కూతు రు ఉన్నారు. హరీశ్ ఇంటర్ వరకు చదివాడు. త్వరలోనే కువైట్‌కు వెళ్లేందుకు సిద్ధమవుతున్నా డు. గురువారం మధ్యాహ్నం నగేశ్, హరీశ్ కలిసి బైక్‌పై మల్లాపూర్ నుంచి కరీంనగర్ వెళ్తున్నారు. చొప్పదండిలోని పెట్రోల్ బంకు వద్ద వీరి బైక్‌ను ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. వీరి మృతదేహాలపై పడి బంధుమిత్రులు రోదించిన తీరు కలిచివేసింది.

కారు ఢీకొని ఆటోడ్రైవర్‌కు గాయాలు

జ్యోతినగర్, డిసెంబర్ 21: ఎన్టీపీసీ రాజీవ్ రహదారి పోలీస్టేషన్ సమీపంలో గురువారం ఆర్టీసీ బస్‌స్టాప్ వద్ద కారు ఆటోను ఢీకొంది. ఆటోను వెనకాల నుంచి కారు వేగంగా ఢీకొట్టడంతో ఎన్టీపీసీ కృష్ణనగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ ఎనగందుల నారాయణ త్రీవంగా గాయపడ్డాడు. స్థానికులు గమనించి మరో ఆటోలో గోదావరిఖని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం వైద్యులు హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానకు రెఫర్ చేశారు.

జాతీయ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఓదెల, డిసెంబర్ 21: యువ చైతన్య వెల్ఫేర్ సొసైటీ, విశ్వకర్మ సేవా ఫౌండేషన్ స్వచ్ఛంద సేవ సంస్థల ఆధ్వర్యంలో స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంత్యుత్సవాలను పురస్కరించుకుని వివిధ రంగాల్లో కృషి చేసిన వారికి జాతీయ పురస్కారాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నిర్వహణ కమిటీ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ వంగాల శాంతికృష్ణ ఆచార్య, చైర్మన్ డాక్టర్ వల్లబోజు మోహనరావు, కో-చైర్మన్ డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, ప్రోగ్రాం మేనేజ్‌మెంట్ కో-ఆర్డినేటర్ రాజ్‌కుమార్ తెలిపారు. సాహిత్యం, సంగీతం, నృత్యం, భరతనాట్యం, కూచిపూడి, కోలాటం, చిత్రలేఖనం, శిల్పం, నాటకం, జానపదం, మిమిక్రీ, అవదానం, విద్య, వైద్యం, ఇంద్రజాలం, ముఖాభినయం, హరికథ, ఒగ్గు కథ, బుర్రకథ, రంగస్థలం, జ్యోతిష్య వాస్తు, యోగా, హార్మోనియం, భజన రంగం, సామాజిక సేవా రంగం, క్రీడలు, షార్ట్ ఫిలిం, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణ అభివృద్ధి, పట్టణాభివృద్ధి, ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజాప్రతినిధులు తదితర రంగాల్లో పని చేస్తున్న వారు పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. జనవరి 17వ తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు ప్రోగ్రాం కమిటీ మెంబర్ బ్రహ్మాండ్లపల్లి రవీంద్రాచారి సెల్ నెంబర్ 9989464261ను సంప్రదించాలని సూచించారు.

బాధితుడిని పరామర్శించిన పుట్ట మధూకర్

మంథని, డిసెంబర్ 21: మంథని పట్టణ బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి బండారి శ్రీకాంత్‌ను పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధూకర్ గురువారం పరామర్శించారు. శ్రీకాంత్ అనారోగ్యంతో బాధపడుతూ కరీంనగర్‌లోని వెంకటేశ్వర కిడ్నీ సెంటర్‌లో చికిత్స పొందుతుండగా ఆయనను పుట్ట మధూకర్ పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా కరీంనగర్‌లో మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు కర్రు నాగయ్య కుమార్తె హర్షిత-రాహుల్, హైదరాబాద్‌లోని నాగోల్‌లోని వసంత్ విహార్‌లో మంథని మండలం ఆరెంద గ్రామానికి చెందిన కొమ్మిడి లింగారెడ్డి కుమారుడు చైతన్య కుమార్‌రెడ్డి-నిహారికరెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట బీఆర్ఎస్ యువ నాయకుడు పుట్ట శ్రీహర్ష, బీఆర్ఎస్ నాయకులు తగరం శంకర్‌లాల్, మాదాడి శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

శ్రీకాంత్‌ను పరామర్శిస్తున్న పుట్ట మధూకర్

మినీ ట్యాంక్ బండ్‌ను శుభ్రంగా ఉంచాలి

పెద్దపల్లి, డిసెంబర్21: పెద్దపల్లి మినీ ట్యాంక్ బండ్ పరిసరాలు శుభ్రంగా ఉంచాలని, చెత్తాచెదారాన్ని ప్రతి రోజూ తొలిగించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం మినీ ట్యాంక్ బండ్(ఎల్లమ్మ గుండం చెరువు)ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ట్యాంక్ బండ్‌పై నాటిన మొక్కలు, గ్రీనరీ ఎండిపోకుండా నీరు పట్టాలని సూచించారు. చిల్డ్రన్ పార్క్, ఓపెన్ జిమ్స్‌లోని పరికరాలు చెడిపోతే వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు. వాకర్స్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్, మేనేజర్ శివ ప్రసాద్, ఎంఏఈ సతీష్ పాల్గొన్నారు.

మినీ ట్యాంక్ బండ్ పరిసరాలను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్పర్సన్ దాసరి మమతారెడ్డి

ఓటరు జాబితాపై కసరత్తు

జూలపల్లి, డిసెంబర్ 21: మండల కేంద్రంలో గురువారం ఓటరు జాబితాపై ఎన్నికల అధికారులు కసరత్తు చేయడానికి బీఎల్‌వోలకు అవగాహన కల్పించారు. కొత్త ఓటర్ల నమోదు, చేర్పులు, మార్పులు, మృతుల పేర్లు తొలిగింపుతో పాటు పలు అంశాల గురించి వివరించారు. ఇక్కడ ఎలిగేడు తహసీల్దార్ స్వర్ణ, ఎంపీడీవో వేణుగోపాల్‌రావు, డీటీలు అబుబాకర్, రాములు, రవీందర్‌రెడ్డి, ఆర్ ఐలు సదయ్య, సంపత్‌కుమార్, శైలజ, రజిత పాల్గొన్నారు.

క్రిస్మస్ కానుకల అందజేత

ముత్తారం/మంథని, డిసెంబర్ 21: మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న క్రిస్మస్ కానుకలను ఎంపీపీ జక్కుల ముత్తయ్య, తహసీల్దార్ బండి రాజేశ్వరి లబ్ధిదారులకు అందజేశారు. మంథని డివిజన్‌లోని మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాలకు చెందిన క్రైస్తవులకు గురువారం రాత్రి అధికారులు, ప్రజాప్రతినిధులు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. అనంతరం క్రైస్తవుల కోసం ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు కొండ శంకర్, ఆరెల్లి దేవక్క, కొమురయ్యగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, కౌన్సిలర్ పెండ్రి రమ, డిప్యూటీ తహసీల్దార్ గిరి ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బాధితుడికి ఫోన్ అప్పగింత

జూలపల్లి, డిసెంబర్ 21: మండల కేంద్రానికి చెందిన పాటకుల రమేశ్‌కు గురువారం పోలీసులు ఫోన్ అప్పగించారు. రమేశ్ ఇటీవల జూలపల్లి-ఎలిగేడు గ్రామాల మధ్య తన ఫోన్ పోగొట్టుకున్నాడు. ఈ క్రమంలో పోలీసులకు ఫిర్యాదు చేయగా, జూలపల్లి ఎస్ఐ వెంకటకృష్ణ సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోనును గుర్తించి బాధితుడికి అప్పగించారు.

మీల్స్ ఆన్ వీల్స్

కోల్‌సిటీ, డిసెంబర్ 21: లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం ఆధ్వర్యంలో గురువారం మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం చేపట్టారు. లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు తాని పర్తి విజయలక్ష్మి కుమారుడు భానుప్రకాష్-మమత దంపతుల పెళ్లి రోజును పురస్కరించుకొని గురువారం పారిశ్రామిక ప్రాంతంలో దాదాపు 200 మందికి అన్న ప్రసాద వితరణ చేశారు.

విద్యా సామగ్రి పంపిణీ

కాల్వశ్రీరాంపూర్, డిసెంబర్ 21: కాల్వశ్రీరాంపూర్, తారుపల్లి, మల్యాల మోడల్ స్కూల్, కస్తూర్బాగాంధీ పాఠశాల, కూనారం హైస్కూల్ విద్యార్థులకు హుజూరాబాద్‌కు చెందిన రిటైర్డు ఉపాధ్యాయుడు గంగిశెట్టి జగదీశ్వర్ తన తల్లి జ్ఞాపకార్థం పరీక్ష ప్యాడ్లు అందించారు.

ఈనెల 29న జడ్పీ సర్వసభ్య సమావేశం

పెద్దపల్లి, డిసెంబర్ 21: జిల్లా ప్రజా పరిషత్ స్థాయి కమిటీ సమావేశాలను ఈనెల 28న, జడ్పీ సర్వసభ్య సమావేశాన్ని 29న నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈవో శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజా పరిషత్ స్థాయి కమిటీ సమావేశాలు 28న ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అధ్యక్షతన జడ్పీ కార్యాలయంలో జరుగుతాయన్నారు. అలాగే ఈనెల 29 ఉదయం 10: 30 గంటలకు రామగుండం ఎన్టీపీసీ మిలీనియం హాల్‌లో జడ్పీ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని కోరారు.

24న అథ్లెటిక్స్ పోటీలు

జ్యోతినగర్, డిసెంబర్ 21: పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 24న జిల్లా కేంద్రం పెద్దపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శిలు తుముల మనోహర్‌రావు, కొమ్ము గట్టయ్య తెలిపారు. అండర్ 14, 16 విభాగాల్లో బాల బాలికలకు లాంగ్‌జంప్, షాట్‌పుట్ క్రీడా పోటీలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు జన్మదిన ధ్రువీకరణ పత్రం లేదా పదో తరగతి జిరాక్స్ మెమోతో ఉదయం 9 గంటలకు హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు పీఈటీ అజయ్ సెల్ నెంబర్‌ను 9959524375 సంప్రదించాలన్నారు.

జేఎన్టీయూలో ప్రెషర్స్ డే

రామగిరి డిసెంబర్ 21: జేఎన్టీయూహెచ్ కళాశాలలోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రీడా మైదానంలో గురువారం రాత్రి ఫేషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్రీడా పోటీల్లో విజేతలకు ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్‌రెడ్డి బహుమతులను అందజేశారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

-సుల్తానాబాద్ సీఐ జగదీశ్

సుల్తానాబాద్, డిసెంబర్ 21: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సుల్తానాబాద్ సీఐ జగదీశ్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలో ఎస్ఐ విజేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థులు గంజాయి, ఆల్కహాల్‌కు అలవాటు పడి విలువైన జీవితాలను నాశనం చేసుకో వద్దన్నారు. ఎవరైనా గంజాయి అమ్మితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. విక్రేతల వివరాలు తెలియజేయాలని, వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు.

రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం

కాల్వశ్రీరాంపూర్/పెద్దపల్లి టౌన్, డిసెంబర్21: బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ఏఐసీసీ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ దిష్టి బొమ్మను బీజేపీ నాయకులు దహనం చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని బస్‌స్టాండ్ సమీపంలో, కాల్వశ్రీరాంపూర్‌లో భారత ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీప్ దన్‌ఖర్‌ను అవమాన పరుస్తూ రాహుల్ గాంధీ చేసిన వాఖ్యలను తప్పుపట్టారు. భారతదేశాన్నే అవమానపరిచే రీతిలో మాట్లాడిన రాహుల్‌గాంధీ తన మాటలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కాల్వశ్రీరాంపూర్‌లో బీజేపీ మండలాధ్యక్షుడు చిలువేరు సంపత్, నాయకులు తోట శ్రీధర్, పోగుల శ్రీనివాస్, అజయ్, బంగారు సతీశ్, ఒద్ది లక్ష్మణ్, దిలీప్, తాత రాజు, దాసరి కృష్ణ, నాగరాజు, పెద్దపల్లిలో అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్, నాయకులు తంగేడ రాజేశ్వర్‌రావు, మేకల శ్రీనివాస్, సోడ బాబు, పెంజర్ల రాకేష్, గుడ్ల సతీశ్, ఎరోల్ల శ్రీకాంత్, వేల్పుల రమేశ్, ఈర్ల శంకర్, లక్ష్మణ్, పిట్ట వినయ్, కుమార స్వామి, వేణు, మంద శ్రీనివాస్, మధుకర్, శ్రీనివాస్, ఉదయ్, సాయి, కోటి, రాజు, ప్రశాంత్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్: రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

అనుమానాస్పద స్థితిలో ఒకరి మృతి

ధర్మారం, డిసెంబర్21: చెరువు వద్దకు కాపలాగా వెళ్లిన వ్యక్తి అనుమానాస్పదస్థితిలో మరణించాడు. ధర్మారం ఎస్ఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం..కటికెనపల్లికి చెందిన రాజయ్య పత్తిపాక-నర్సింగాపూర్ శివారులోని ఓ చెరువు వద్ద కాపలాదారుడిగా పని చేస్తున్నాడు. బుధవారం ఇంటి నుంచి చెరువు వద్దకు రాజయ్యకు తీవ్రమైన జ్వరం వచ్చింది. గ్రామంలోని ఆర్ఎంపీ వద్దకు వచ్చి చికిత్స చేయించుకొని మళ్లీ చెరువు వద్దకు వెళ్లాడు. అక్కడ రాత్రివేళ తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబీకులు చికిత్స కోసం కరీంనగర్‌కు దవాఖానకు తరలించారు. పరీక్షలు చేసిన వైద్యులు రాజయ్య అప్పటికే మరణించినట్లు నిర్ధారించారు. కాగా తన భర్త మరణంపై అనుమానం ఉందని భార్య లక్ష్మి గురువారం ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సెన్సార్ బోర్డు సభ్యుడిగా అక్షర కుమార్

కోల్‌సిటీ, డిసెంబర్ 21: సెంట్